# విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**బాటిల్ పై ఎక్సైజ్ శాఖకు 15 రూపాయలు**

**ఎక్సైజ్ శాఖ అధికారుల కమిషన్ ఏడాదికి 22 కోట్లు**

**ఃకేసులు నిల్ కమిషన్ ఫుల్ -ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లో బెల్ట్ షాపులు నిర్వహణ**





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19**

అక్రమ మద్యం వ్యాపారం, బెల్ట్ షాపులుపై నిఘా పెట్టాల్సిన అధికారులు, సిబ్బంది లోపాయికారీగా బెల్ట్‌షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారు. దీంతో బెల్ట్ షాపుల నిర్వాహకుల వ్యవహారం మూడు ఫుల్లులు, ఆరు క్వార్టర్‌లుగా మారింది. ఫలితంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. బెల్ట్‌షాపుల నిర్వా హకుల నుంచి అధికారులు, సిబ్బంది నెలవారీ మామూళ్ళు తీసుకుం టున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఎక్సైజ్ శాఖకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నందుకు ప్రతి బాటిల్ పై 15 రూపాయలు సమర్పిస్తున్నట్లు సమాచారం. దీంతో ఎక్సైజ్ శాఖకు ఏడాదికి సుమారు 20 నుంచి 22 కోట్ల రూపాయల ఆదాయం కమిషన్ రూపంలో వస్తుంది. అందుకే ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులపై దాడులు చేయకుండా పూర్తిగా సహకరిస్తున్నారు. లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాలలో ఓ కానిస్టేబుల్ ఈ కమిషన్ ను వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అలాగే గుడ్లూరు, ఉలవపాడు, కందుకూరు మండలం, పట్టణంలో మరో కానిస్టేబుల్ కమిషన్ వసూలు చేస్తున్నట్లు తెలిసింది.దీంతో బహిరంగంగానే బెల్ట్ షాపుల నిర్వాహకులు మద్యాన్ని విక్రయిస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల నిర్వాహకులు ధైర్యంగా అదనపురేట్లకు అమ్ముకుంటూ విపరీతమైన ఆదాయాన్ని గడిస్తున్నారు.నియోజకవర్గంలో గ్రామగ్రామాన బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సిబ్బందే నేరుగా బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. వాళ్ళపై కేసులు నమోదు చేయకుండా వదిలి వేయటం విమర్శలకు తావిస్తుంది. తూ తూ మంత్రంగా ఎప్పుడో ఒకసారి ఎవరో ఒకరిని పట్టుకొని కేసులు రాసినట్లుగా సీన్ క్రియేట్ చేస్తున్నారు. నియోజకవర్గంలో వందల సంఖ్యలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఇవి చాలవన్నట్లు ప్రభుత్వ మద్యం దుకాణాలకు పక్కనే టిఫిన్ సెంటర్‌లు మద్యం సేవించటానికి కేంద్రాలుగా మారాయి. బహిరంగంగానే మద్యం సేవిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు తెలిసినా పట్టించుకోక పోవటం విమర్శలకు తావిస్తుంది. ఎస్‌ఈబీ సిబ్బంది నేరుగా బెల్ట్ షాపుల నిర్వాహకులతో ఫోన్‌లో టచ్‌లో ఉండి నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారు. ఎవరైనా నెలవారీ మామూళ్లు ఇచ్చేందుకు నిరాకరిస్తే దాడులు చేసి కేసులు నమోదు చే యిస్తామని ఫోన్‌లో మాట్లాడుతుండటం చూస్తుంటే సిబ్బంది ఏ స్థాయిలో చేతివాటం ప్రదర్శిస్తున్నారో అర్థం అవుతుంది. ఇక అధికారులకు సైతం వాటాలు ఉన్నాయనటంలో ఎలాంటి సందేహం లేదని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులు కట్టడి చేయాలని, చేతివాటం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

# విజృంభిస్తున్న విష జ్వరాలు..!

**భయపెడుతున్న మలేరియా వైరల్ జ్వరాలు .**

**చిన్నపిల్లల నుండి పెద్దల వరకు మంచాన పడుతున్న వైనం.**

**కంభం, అర్బన్ కాలనీ కందులాపురం ప్రాంతాలలో.**


**కదలిక లేని వైద్య ఆరోగ్య సిబ్బంది.**

**ప్రైవేటు వైద్యశాలలకు పరుగో పరుగు.**



**పెన్ పవర్ ,కంభం ఆగస్టు 19:**

విష జ్వరాలు విజృంభిస్తున్నాయి మలేరియా వైరల్ జ్వరాలతో రోజురోజుకు ప్రజలు అడలితిపోతున్నారు. కంభం ,కందులాపురం అర్బన్ కాలనీ ప్రాంతాలలో ప్రతి ఇంటికి ఒకరిద్దరు చొప్పున వైరల్ జ్వరాలతో మంచాలు పట్టారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్తున్నప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపకపోవడం వలనో లేదా క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వలనో దోమకాటు వైరల్ ఫీవర్ విష జ్వరాలతో ప్రజలు ఉక్కిరి బిక్కిన అవుతున్నారు. వైరల్ ఫీవర్ విష జ్వరాలు సోకుతున్నాయి. జలుబు దగ్గు తీవ్ర జ్వరాలతో ప్రైవేట్ వైద్యశాలలో క్యూ కడుతున్నారు. అలాగే చాలా చోట్ల నీటి నిల్వలు దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తామని చెప్తున్న అధికారులు క్షేత్రస్థాయిలో మాత్రం కనబడటం లేదని ప్రజలు పెదవిరుస్తున్నారు. పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో మలేరియా డెంగు వైరల్ ఫీవర్ బారినపడి చికిత్స పొందుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు తీవ్ర జ్వరం దగ్గు జలుబు తలనొప్పితో బాధపడుతున్నారు. తీవ్ర జ్వరం కప్పంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడటంతో ఆయా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా చేరి చికిత్స పొందుతున్నారు. దోమల నివారణకు పాగింగ్ చేసినా దాని ప్రభావం ఎంత మాత్రం లేదు ఇప్పటికైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారు ఆయా ప్రాంతాలలో జల్లెడ పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేద మధ్యతరగతి కుటుంబాల వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాటు చేసి అండగా నిలవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.




# రాళ్లపాడు రైతులను ఆదుకోండి


**సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే ఇంటూరి**





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు19**

కందుకూరు నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందించే రాళ్లపాడు



రిజర్వాయర్ ఆయకట్టు రైతుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విన్నవించారు. సోమశిల ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే ఇంటూరి కలిసి రాళ్లపాడు సమస్యను ప్రస్తావించారు.

గత కొన్నేళ్లుగా రాళ్లపాడు రిజర్వాయరుకు, సోమశిల నుంచి రావాల్సిన 1.5 టీఎంసీల నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గొట్టిపాటి కొండపనాయుడు కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని పేర్కొన్నారు. అలాగే రాళ్లపాడు నీటి నిల్వ సామర్థ్యం 1.5 టీఎంసీలు కాగా, పూడిక





పెరిగిపోవడంతో ఒక టిఎంసి నీరు కూడా నిల్వ ఉండడం లేదని తెలిపారు. అలాగే రిజర్వాయర్ కింద కాలువలను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంకా గేట్ల నిర్వహణ, తగినంత మంది సిబ్బంది నియామకం, అసంపూర్తిగా ఉన్న రాళ్లపాడు ఎడమ కాలువ పనులు తదితర విషయాలను కూడా ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సీఎంకు వివరించారు. దానికి చంద్రబాబునాయుడు స్పందిస్తూ, ఎమ్మెల్యే చెప్పిన సమస్యలపై దృష్టి పెట్టి, అసంపూర్తి పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. రాళ్లపాడు రైతులకు కచ్చితంగా మేలు జరిగేలా చర్యలు తీసుకుందామని నాగేశ్వరరావుకు హామీ ఇచ్చారు.

### ఉపాధ్యాయులు సామాజిక స్పృహ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న

# విద్యార్థినికి ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 19**

రాచర్ల మండలం గుడిమెట్ల ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న బాలిక ఎం లక్ష్మీ కళ్యాణి అనే చిన్నారికి మూడు సంవత్సరాల వయస్సు నుండి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయా న్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి రాజగోపాల్ రెడ్డి గమనించాడు అయితే చిన్నారి తల్లిదండ్రులు రామకృష్ణారెడ్డి పార్వతీ వ్యవసాయంపై కష్టపడి పనిచేసే సుమారు మూడు సంవత్సరాలుగా సుమారు 25 లక్షల పైబడి చిన్నారికి చెన్నై లోని క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో ట్రీట్మెంట్ చేస్తున్నారు. తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న విషయాన్ని ప్రధానోపాధ్యాయులు రాచర్ల మండల విద్యాశాఖ అధికారి గిరిధర శర్మ ' శివ కోటేశ్వరరావు లకు తెలియజేశారు వారు చిన్నారిపై స్పందించి మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల చేత సుమారు 67 వేల రూపాయలను సేకరించి చిన్నారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందజేశారు 'అలానే గిద్దలూరు మండల విద్యాశాఖ అధికారులు కూడా జింక వెంకటేశ్వర్లు' కావడి వెంకటేశ్వర్లు చిన్నారి అనారోగ్యంపై స్పందించి గిద్దలూరు మండల ఉపాధ్యాయుల్లో సుమారు 62 వేల రూపాయలను సేకరించి చిన్నారి భవిష్యత్తు కోసం పేద తల్లిదండ్రులకు అందజేశారు' కాకుండా సబ్జెక్టు ఉపాధ్యాయులు స్పందించి 16 వేల రూపాయలను చిన్నారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేసారు రాచర్ల గిద్దలూరు మండల ఉపాధ్యాయులు మంచి మనసుతో సమాజంపై మంచి దృక్పథంతో చిన్నారికి రెండు మండలాలు ఉపాధ్యాయులు సుమారు లక్ష 46 వేల రూపాయలను చిన్నారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేసి తమ ఔ దార్యాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయులు సామాజిక స్పృహ వలన మండల విద్యాశాఖ అధికారులు ప్రోత్సాహంతో చిన్నారికి వైద్య సహాయ ఖర్చులకు ఈ మొత్తాన్ని అందజేయడం జరిగినదని. మంచి మనసుతో ఉపాధ్యాయులు చేసిన చేసిన సహాయానికి మండల విద్యాశాఖ అధికారులు వారణాసి గిరిధర శర్మగారు ' ఎన్ శివ కోటేశ్వరరావు అభినందించారు చిన్నారి ఆరోగ్యం మెరుగు పడాలని ఎమ్ ఈ ఓలు ఆకాంక్షించారు.

## బొల్లా నరసింహారావు జన్మదిన వేడుకలు





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 19**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సోమవారం బొల్లా నరసింహారావు 40వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు ముందుగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బొల్లా నరసింహారావు కు శాలువా గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి కేక్ నాయకులందరూ పంచి పెట్టారు . ఈ కార్యక్రమంలో పూవ్వాడి వెంకటేశ్వర్లు, డివి మనోహర్ , ఉప్పలపాటి హరిబాబు, పోక వినోద్ , పిడుగు శీను, నాయబ్ రసూల్, పాలపర్తి రమణయ్య, వాయునేని రాఘువ, రసూల్ (కావేరి ),మెంట నర్సింహారావు, మన్నెం రమణయ్య, దేవరపు మాలాద్రి, డోలా శేషాద్రి, పత్తు మస్తాన్, ఎమ్మార్పీఎస్ శేషం మోసే, టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భావపురి భావదేవుని సన్నిధిలో ఘనంగా విఖనస జయంతి ఉత్సవం



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 20**

శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దేవస్థానం లో శ్రావణ మాసం పౌర్ణమి , శ్రావణ నక్షత్రం నాడు విఖానస ఆచార్య స్వామి వారి జయంతి సందర్భముగా ఆచార్య స్వామి వారికి ఉదయాన్నే స్నపన తిరుమంజనం , విశేష అర్చనలు అనంతరం స్వామి వారి గ్రామోత్సవం , అనంతరం విశేష అర్చనలు,గోష్టి కార్యక్రమం భావపురి వైఖానస సంఘం ఆధ్వర్యంలో జరిగింది. తరువాత వైఖానస ఆగమ విశిష్టత గురించి తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ సలహాదారు నల్లూరి మోహన రంగాచార్యులు వివరించారు . వైఖానస ప్రముఖులు నారాయణం శ్రీనివాస మూర్తి , నారాయణం అప్పలాచర్యులు , బృందావనం శ్రీనివాస ఆచార్యులు , పెద్దింటి లక్ష్మి నారాయణ దంపతులు కి పురస్కారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నల్లూరి పాంచజన్య చార్యులు, విఖానస మూర్తి, శేషు బాబు,సత్యంబాబు, దీవి రాము, పరాసరం శ్రీనివాస్ రామ భార్గవ , కృష్ణ భార్గవ, ఆలయ ఈవో వెంకటేశ్వర్లు ,ఆలయ అనువంశిక ధర్మకర్త రమణ బాబు తదితరులు పాల్గొన్నారు అని భావపురి వైఖానస సంఘం కార్యదర్శి బృందావనం గోపి చంద్ తెలియ చేసారు.

### శ్రీకాళహస్తి ప్రజలకు ఎఫ్-3 సేవలు

# హైఫ్స్-వీ మాల్ అధినేత పెరుమాళ్ రెడ్డి

**పెన్‌పవర్ - శ్రీకాళహస్తి,ఆగష్టు 19**

శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు హైఫ్స్-వీ మాల్ ద్వారా ఫన్, ఫుడ్, ఫ్యాషన్(ఎఫ్-3) సేవలు అందజేయనున్నామని ప్రముఖ హైఫ్స్-వీ మాల్ అధినేత పుదుకుడి పెరుమాళ్ రెడ్డి తెలిపారు. సిటీ కల్చర్ ను తలదన్నేలా హైఫ్స్-వీ సేవలు సామాన్యులకు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. స్థానిక హైఫ్స్-వీ మాల్ లో ఆ సంస్థ అధినేత పెరుమాళ్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పేద, మధ్య, ధనిక తరగతి అంతరాలను తగ్గించాలన్న ఏకైక లక్ష్యంతో హైఫ్స్-వీ మాల్ ను ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీకాళహస్తిలో స్థాపించినట్లు తెలిపారు. మొదట ఫ్యాషన్ రంగంలో అడుగుపెట్టిన తాము అనతి కాలంలోనే శ్రీకాళహస్తి ప్రజల ఆదరణ పొంది తాజాగా ఫన్ అండ్ ఫుడ్ రంగంలోకి అడుగుపెడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు 'హాట్ స్పాట్' ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. అదేకాకుండా చిన్నారుల మానసికోల్లాసం కోసం గేమింగ్ అండ్ ఎంటర్టైన్మెంట్ జోన్ ను కూడా ప్రారంభిస్తున్నామని అన్నారు. హాట్ స్పాట్ రెస్టారెంట్ ద్వారా నాణ్యమైన ఫుడ్ ను అతి సామాన్యులకు సైతం కుటుంబాలతో కలిసి వచ్చి ఆనందంగా తినేలా ధరల్లో అందుబాటులో ఉంచామని అన్నారు. స్విగ్గీ, జోమాటో లాంటి సంస్థలతో ఆన్లైన్ డెలివరీ కూడా చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే హోమ్ డెలివరీ సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. హాట్ స్పాట్ రెస్టారెంట్లో వెజ్ అండ్ నాన్ వెజ్, చైనీస్ రకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇక్కడే కాఫీ డే, కూల్ హోమ్



కూడా ఉంటుందన్నారు. అదేవిధంగా హైఫ్స్-వీ మాల్ లో వివిధ రకాల ఫంక్షన్లు, బర్తడే పార్టీలు, కార్పొరేట్ సమావేశాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ రూములు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అవసరమైన వారికి బర్త్ డే కేకులు కూడా తయారుచేసి ఇస్తామని చెప్పారు. త్వరలో ప్రారంభం కానున్న హాట్ స్పాట్ రెస్టారెంట్, గేమింగ్ ఎంటర్టైన్మెంట్ కు ప్రజలే ముఖ్య అతిథులని వివరించారు. శ్రీకాళహస్తి ప్రజలు హైఫ్స్-వీ సేవలను సద్వినియోగం చేసుకోవాలనీ, ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో హైఫ్స్-వీ మాల్ మేనేజింగ్ డైరెక్టర్లు హరికేష్, సంయుక్తారాణి పాల్గొన్నారు.

## భారత్ బందుకు అన్ని వర్గాల పేదల కోసమే

**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 19**



వర్గీకరణ వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ మాల మహానాడు మరియు ఇతర సంఘాలు కలుపుకొని ఈ నెల 21వ తేదీన భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని మాల సోదరులు ఉద్యోగులు మేధావులు విద్యార్థులు నాయకులు మన హక్కుల కోసం పోరాటం చేయాలని వాసుమల్లి.నాగార్జున పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు,అని నినాదంతో దళితులంతా ఏకమై వర్గీకరణ వ్యతిరేకంగా పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి ఎండగట్టాలని వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు ఎత్తేయాలని కేంద్రం కుటిల రాజకీయాలు చేస్తుందని వాటిలో భాగంగానే దళితులను విభజించి పాలించాలని చూస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ దళితులంతా ఏకతాటిపై ఉండాలని 21వ తేదీన జరిగే భారత్ బంద్కు అన్ని వర్గాల వారు వ్యాపారాలు విద్యాసంస్థలు ప్రతి ఒక్కరు సహకరించాలని వాసుమల్లి నాగార్జున పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన బొజ్జల సుధీర్ రెడ్డి



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్టు 19**

తిరుపతి జిల్లాలోని శ్రీ సీటి నందు పదహైదు వందల కోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్న పరిశ్రమలను ప్రారంభంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం నాడు అమరావతి నుంచి రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసారు వీరికి స్తానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం పలికారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాగతం పలికిన కోలా ఆనంద్

*శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత వైసీపీ మాజీ ఎమ్మెల్యే మరియు వారి అనుచరుల భూ దందాలపై నారా చంద్రబాబు నాయుడు కి ఫిర్యాదు చేసిన కోలా ఆనంద్*





**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్టు 19**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ శ్రీకాళహస్తిలో ప్రసిద్ధ గాంచిన కళంకారీ పట్టు వస్త్రంతో సన్మానించి, ఘనంగా స్వాగతం పలికారు. తిరుపతి జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీలో పలు కొత్త కంపెనీలకు శంకుస్థాపన చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న సందర్భంగా ఆయనకు ఘనంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బీజేపీ నేత కోలా ఆనంద్ కలసి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే మరియు వారి అనుచరులు చేసిన భారీ స్థాయిలో జరిగిన భూకుంభకోణం గురించి నారా చంద్రబాబు నాయుడు కి ఆధారాలుతో కూడిన ఫిర్యాదు చేశారు. దానిపై ఈ. డి. విచారణ జరిపించి, భూ బాకాసురులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోలా ఆనంద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, డాలర్ దివాకర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఓబీసీమోర్చా రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, రాష్ట్ర మాజీ సభ్యులు జీవి అమర్నాథ్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, సజ్జల హరీష్ రాయల్, పుచ్చకాయ రమేష్ యాదవ్, సాయి, నాని తదితరులు పాల్గొన్నారు.

## కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించిన డిఎస్పి



**కావలి పెన్ పవర్ ఆగస్టు 19**

కావలి పట్టణంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేయుచున్న కె. శ్రీనివాసరావు బదిలీ అయిన సందర్భంగా కావలి డిఎస్పి ఎం. వెంకటరమణ ఘనంగా ఆయనను శాలువతో సత్కరించి సన్మానించారు. ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన గతంలో ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసినప్పుడు బాధ్యతలు తీసుకున్న మొదటి రోజుల్లోనే ఎన్నో సంచలనాత్మకమైన హత్య కేసులు మరియు డ్రగ్స్ మరియు వ్యభిచారాలు నిర్వహిస్తున్న లాడ్జిలను, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎంతోమంది దుష్టశక్తులపై ఉక్కు పాదం మోపారు. ప్రజల మన్ననలు, ఉన్నత అధికారుల ప్రశంసలు పొందిన విషయం అందరికీ తెలిసినదే కే శ్రీనివాసరావు బదిలీ సందర్భంగా కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా నూతన బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరరావు మరియు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా షోడశ దత్త మండ పం భూమి పూజా కార్యక్రమం






వేటపాలెం, ఆగస్టు 19,పెన్ పవర్ : వేటపాలెం మండలం, వేటపాలెం కొత్తపాలెం రహదారి లోని దత్తక్షేత్రం నందు, అత్యం త వైభవంగా, షోడశ దత్త అవ తార మండపం నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం నిర్వ హించారు. తదుపరి క్షేత్రంలో అత్యంత అద్భుతంగా18 అడు గుల ఎత్తుతో, శ్రీ మహాలక్ష్మి అ మ్మవారి పీఠం ఎదురుగా ఏర్పా టు చేసిన, మహాలక్ష్మి అమ్మవా రి స్థూపాన్ని ఎంతో భక్తి శ్రద్ధల తో, ప్రత్యేక పూజలు నిర్వహిం చి ప్రారంభించారు. అష్టలక్ష్మి దేవతలతో పాటు, దత్తక్షేత్రం లో మహాలక్ష్మి స్థూపం ఏర్పాటు తో, క్షేత్రం కు ఒక శక్తి ఏర్పడిం దని క్షేత్ర కన్వీనర్ కె. ప్రమీలా దేవి అన్నారు. క్షేత్ర అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మా ట్లాడుతూ,27సంవత్సరాలుగా నిరంతర హోమం, సాధన ఫలి తంగా శ్రీ దత్తాత్రేయ స్వామి అనుగ్రహంతో క్షేత్రం పరిపూర్ణ స్థాయికి, భక్తులసంకల్ప సిద్ధికి ఒక మూల స్థానం అయిందని, క్షేత్ర ప్రహరీ నిర్మాణం పూర్తి చేయుటకు,దాతల సహకారం మరువలేనిదని, దాతలకు ప్ర త్యేక ధన్యవాదాలు తెలిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో క్షేత్ర ప్రధాన కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, కోశాధికారి గుర్రం రంగనాయకులు, సహా య కార్యదర్శి కె. మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు కరణం కోటేశ్వర రావు, సుఖర్ణ బాబు, పూర్ణ చం ద్ర రావు, కన్నయ్య, ఆదిలక్ష్మి, బండ్ల చంద్ర, చంద్ర కళ, రమా దేవి, కుమారి తదితర దత్తక్షేత్ర ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### పలమనేరులో ఘనంగా

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**పలమనేరు ఆగస్టు19, (పెన్ పవర్)**

పలమనేరు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్థానిక నెహ్రూ విగ్రహం ముందు ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ ఫోటోగ్రాఫర్ హైదర్ భాష, చందు, ప్రభాకర్ రెడ్డి, మునిరత్నం,రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చు...

### ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాటి శుభాకాంక్షలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 19:**

వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చని, అదీ ఫొటోగ్రఫీకి ఉన్న శక్తి అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చరిత్ర ను సచిత్రంగా ముందు తరాలకు అందించడంలో కూడా ఫొటోగ్రఫీ పాత్ర ఎనలేదని కొనియాడారు. ప్రతిఒక్కరి జీవితాల్లోని గతాన్ని, అందమైన అనుభూతుల్ని పదిలంగా భద్రపరచడంలో ఛాయాచిత్రాలకు ఏవీ సాటి రావన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కెమెరా చేతపట్టి స్వయంగా ఫొటోలు తీశారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫోటోగ్రఫర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారందరికీ హామీ ఇచ్చారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యమలో పాల్గొన్న ఏర్పేడు జెడ్పీటీసీ డా కావేరి తిరుమలయ్య




**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్టు 19**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ ఆధవర్యంలో ఏర్పేడు మండలం పరిధిలోని సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమము సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏర్పేడు జెడ్పీటీసీ డా కావేరి తిరుమలయ్య మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధిని సుస్థిరాభివృది లక్ష్యాలకి అనుగుంగా ఉండాలంటే గ్రామ స్థాయిలో నిర్దిష్ట ప్రణాలికలు రచించి వాటి అమలుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. అలాగే గ్రామస్థాయి అవసరాల కోసం అక్కడ వుండే వనరులు పరిశీలించి తగిన విధంగా లక్ష్యాలు నిర్దేశించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గిడ్డయ్య, ఈ ఓ పి ర్ డి రమణ కుమార్, రాష్ట్ర స్థాయి శిక్షణ పరిశీలకులు ప్రసాద్ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఎంపిడిఓ కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.


## దళిత ఐక్యత ముద్దు వర్గీకరణ వద్దు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 20**

రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణ తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ,అంబేద్కర్ సర్కిల్ వద్ద,19,20,21, మూడు రోజులపాటు దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన దళిత సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,, గుదే రాజారావు, కాగిత కోటేశ్వరరావు, దగ్గు మల్లీ శ్రీకర్ బాబు, తురిమెళ్ళ అమ్మేశ్వరరావు, రేకుల గడ్డ చంద్రశేఖర్, సలగల చంటిబాబు, కంచర్ల చిట్టిబాబు, గోసాల సుధాకర్ బాబు, దగ్గు మల్లీస్వాములు, సలగల ఎలీషాబాబు, దండమూడి కిషోర్ బాబు, బిక్క సుదర్శనం, గొల్లపర్ల స్వామియే ల్, బిక్క మధుబాబు, దార యేసు రత్నం, గొట్టిపాటి భాగ్యరాజ్, సల్లారి నవీన్ బాబు, తదితర దళిత సంఘాలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్టు ,19**

సోమవారం తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీలో వివిధ ప్రాజెక్టుల శంకుస్థాపనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రేణిగుంట విమానాశ్రయం నందు మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి.

## నూతన తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గుంటగాని పేతురు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 19**

సాధారణంగా బదిలీపై పామూరు వచ్చిన నూతన తాసిల్దార్ రమణరావు తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక నాయకుడు గుంటగాని పేతురు. అనంతరం తాసిల్దార్ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడిగుంపాల నాయబ్ రసూల్, మల్లీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం అమానుషం...

### వైద్య విద్యార్థిని హత్యాచారానికి నిరసనగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 19**

కోల్‌కతాలో వైద్య పీజీ విద్యార్థినిపై హత్యాచారం అమానుషమని, సభ్య సమాజం తలదించుకొనేలా జరిగిన ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ట్రైనీ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు నిరసనగా భారీ నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్ వద్ద నుంచి బయలు దేరిన ర్యాలీ చౌత్రసెంటర్, మెయిన్‌బజార్, కళామందిర్‌సెంటర్, గడియారస్థంబం సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబ్బాయమ్మ మాట్లాడుతూ వైద్య విద్యార్థినిపై అమానుషంగా దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. చదువుకుంటున్న చోటే వైద్యురాలిపై అఘాయిత్యం జరగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు మన బిడ్డలపై ప్రతి చోటా జరుగుతుంటే ఇక వారు బయటకు ఎలా రాగలరని ప్రశ్నించారు. అన్ని సంస్థల్లో మహిళలు, యువతులు, చిన్నారుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. కోల్‌కతా ఘటన నేపథ్యంలో ప్రతి మహిళకు భద్రత, గౌరవం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేస్తే తప్పకుండా మార్పు వస్తుందన్నారు. అనంతరం తాశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆరాధ్యాల రామకృష్ణ ఏఐఎస్ఎఫ్ ఇన్‌చార్జి బి భగత్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు, కార్యదర్శి తలాని దాని,. నాయకులు ఎం సాయినాయక్, అన్నం శ్రీను, మధు, లోకేష్‌నాయక్, పి గోపి, సాహిత్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంపై

# నిస్సిగ్గుగా అబద్ధాల ప్రచారం..

### అమలవుతోన్న హామీలపై అక్కసు

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 19**

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పట్టాలెక్కిస్తున్న కూటమి ప్రభుత్వంపై పసలేని విమర్శలకు దిగడం, ప్రజలను గందరగోళానికి గురిచేయడం వైసీపీ నాయకులు, వైసీపీ అనుకూల మీడియా అక్కసుకు పరాకాష్ట అని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల మాదిరి వేగంగా పరిగెత్తిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టను ఓర్వలేకపోతున్న జగన్.. రోతరాతలతో విషజిమ్మడం ఆయన పతనానికి ఆయనే గోతులు తీసుకోవడంలాంటిదని అభివర్ణించారు.



**వైసీపీ ఓటమి నుంచి పాఠాలు నేర్వదా..!**

ఓటమి పరాభవం తరువాత వారంపాటు రాష్ట్ర ప్రజలకు ముఖం చాటేసిన జగన్ ఇప్పుడు జనంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వంపై అదేపనిగా విషం చిమ్ముతున్నారని బాలాజి మండి పడ్డారు. ప్రజా ప్రభుత్వంపై తప్పుడు రాతలకు తెగబడటం.. పచ్చి అబద్ధాల ప్రచారాలతో ప్రజల్లో నవ్వుల పాలవుతున్నారని ఎద్దేవా చేశారు. ఆర్థికంగా రాష్ట్రానికి కొన ఊపిరి కూడా తీసేసి వెళ్లిన జగన్.. కొత్త ప్రభుత్వం హామీలు అమలు చేయడం లేదంటూ నిస్సిగ్గు ప్రకటనలు చేయడం రాజకీయ వక్ర సంప్రదాయానికి పునాధులు వేయడమని విమర్శించారు. పింఛన్లు తీసివేస్తున్నారని, కొత్త కమిటీలు వస్తున్నాయని, హామీలు నెరవేర్చటం లేదంటూ ఇలాంటి విషపు రాతలు రాసి, ప్రజల్లో భయాందోళనలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. వ్యక్తుల మధ్య జరిగిన కొన్ని ఘటనల్ని కొండంత చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టకుండా చేసే కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో నియంతృత్వం రాజ్యమేలగా నేడు ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని వెల్లడించారు. వైసీపీ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాల్సి ఉండగా, బాధ్యత గల మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయాల్సి ఉండగా, ఇందుకు భిన్నంగా జగన్, జగన్ మీడియా వ్యవహరించటం సిగ్గుచేటని మండిపడ్డారు. చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజంగా ఉందన్నారు. వైసీపీ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ప్రజల మన్ననలు పొందాలని హితవు పలికారు.

### తిరుపతి వెంకటేశ్వర స్వామిని

# దర్శించుకున్న చీరాల ఎమ్మెల్యే

**చీరాల, ఆగస్టు 19, పెన్ పవర్**

తిరుమల తిరుపతి లో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ఎమ్మెల్యే సతీ మణి మద్దులూరి మాలకొండ మ్మ, బాపట్ల పార్ల మెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కౌతవరపు జనార్దన్, ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి వెంకట బుచ్చేశ్వరరావు తదితరులు, వారి కుటుంబ సభ్యుల సమేతంగా దర్శించు కున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కు లు చెల్లించుకున్నారు. తొలుత అధికారులు సాదర స్వాగతం పలికారు.



## కార్మికులకు దుస్తులు పంపిణీ





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 19**

రాఖీ పౌర్ణమి సందర్భంగా భట్టిప్రోలు పంచాయతీలోని అద్దేపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి శివ రాంప్రసాద్ సోదరులు పారిశుధ్య కార్మికులకు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ తన సహోదరులైన పసుపులేటి భాస్కరరావు,ధర్మ, ఆంజనేయుల సహకారంతో 20 మంది కార్మికులకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి,ఉమ,నాగలక్ష్మి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి మెడికల్ స్టోర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్ట్ 19**

గిద్దలూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు రోడ్డు గర్రె వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి మెడికల్ స్టోర్స్ ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కీర్తి మెడికల్ స్టోర్స్ యజమాని ఈదుల రాజీవ్ రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కీర్తి మెడికల్ స్టోర్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రాజీవ్ రెడ్డి ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని పూలమాలతో సన్మానించారు. కీర్తి మెడికల్ స్టోర్స్ మందులను హోమ్ డెలివరీ అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కీర్తి మెడికల్ స్టోర్స్ యజమాని రాజీవ్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. కీర్తి మెడికల్ స్టోర్స్ యజమాని మాట్లాడుతూ గిద్దలూరు లోని మా స్టోర్స్ నందు 365 రోజులు 20% మందుల పైన డిస్కౌంట్ కలదు మందులు హోమ్ డెలివరి కూడా కలదు అని ఈదుల రాజీవ్ రెడ్డి తెలిపారు.

